ప్రజాశక్తి

Vol. 2, no. 20

(Jan. 22, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 20

(Jan. 22, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 22—1—47 బుధవారం [సంచిక 20

గుంటూరు జ్యూట్‌మిల్లులో కార్మికుల బైఠాయింపుసమ్మె

గుంటూరు, జనవరి 21

గుంటూరు జ్యూట్ మిల్లు యజమానులు కొత్త యంత్రాలు ప్రవేశపెట్టడంవలన ఏమఱ కోల్పోయిన 200 మంది కార్మికులకు వేరు పనులు చూపటలేదని కోపుతూ మిల్లు కార్మికులు నిన్న సాయంకాలం 3 గంటలనుండి బైఠాయింపు సమ్మె ప్రారంభించారు.

యూనియను నాయకులు ఈ తగవు పరిష్కరించ వలసిందని అధికారులకు తంతి పంపారు.

బెజవాడ హిందూ హైస్కూలు విద్యార్థుల నిరశనదీక్ష

బెజవాడ, జనవరి 21

బెజవాడ హిందూ హైస్కూలులో ఈ నెల 10 తేదీనుండి విద్యార్థులందరూ డిటెన్షన్లకు వ్యతిరేకంగా సమ్మె చేస్తూ న్నారు. సమాధానం కుదుర్చుకొనేటందుకై అధికారప్రయత్నాలన్నీ విఫలం అవడంవల్ల ముగ్గురు విద్యార్థులు ఎమ్. వి. సుబ్బయ్యచౌదరి, సి. హెచ్. నరసింహారావు, కె. వి. సుబ్బారావుగార్లు హెడ్మాష్టరు ఇంటిముందు నేటిఉదయమునుండి నిరశన వ్రతం ప్రారంభించారు.

భారత నావికుల కష్టాలే తిరుగుబాటుకు కారణం

విచారణ కమిటీ తీర్పు

పార్టీ రాజకీయాలు వద్దని ప్రభుత్వ బెదరింపు

ఢిల్లీ, జనవరి 20

క్రిందటి సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన భారత నావికుల తిరుగుబాటును గూర్చి విచారణ చేయడానికొక కమిటీ నియమింప బడింది. అది 600 పేజీల రిపోర్టు ఒకటి తయారు చేసింది. అందులో క్రింది అంశా లున్నాయి.

అన్ని రాజకీయాభిప్రాయాలవారు కలిశారు

తిరుగుబాటుకు ప్రధాన కారణం ఏమంటే భారత నావికులు అనేక కష్టాలకు లోనవుతు న్నారు. రాజకీయ పరిస్థితులవల్ల అవిమరింత తీవ్రరూపం దాల్చాయి.

తిరుగుబాటులో అన్ని మతాలవారు, అన్ని రాష్ట్రాలవారు, అన్ని రాజకీయాభిప్రాయాల వారు పాల్గొన్నారు. దీన్నిబట్టి తెలిసే దేమంటే నావికు లందరిలోనూ తమ బాధలమీద తీవ్రమైన అసంతృప్తి ఉంది. ఈ క్రింది పరిస్థితులు అసంతృప్తికి కారణ మయాయి:

అసంతృప్తికి కారణాలు

1. ఉద్యోగాలలో చేర్చుకొనేటప్పుడు పెద్దపెద్ద ఆశలు చూపెట్టి, తీరా ప్రవేశించిన తరవాత అవేవీ నెరవేరక పోవడంతో అసం తృప్తి వ్యాపించింది.

2. అధికార్లకూ - నావికులకూ మధ్య అన్యోన్యసంబంధం లోపించింది. కొన్ని సందర్భాలలో అధికారులు దుర్భాషలాడడం, అవమానపరచడం కూడా జరిగేవి. న్యాయ మైన కోర్కెలపట్లకూడ సానుభూతి చూపడం గాని, ఓపికతో వినడంగాని జరిగేదికాదు.

తెల్లవాళ్ళకూ - నల్లవాళ్ళకూ విచక్షణ

3. సౌకర్యాల విషయంలో రాయల్ నేవీకి - భారత నావికులకూ మధ్య విచక్షణ ఉంది. యూరపియన్ అధికారులు భారత నావికుల్ని చాలా నీచభావంతో చూచే వారు. ఇండియన్ ఆఫీసర్లలో కూడా ఈ అసంతృప్తి దాగా ఉంది. యూరపియన్ ఆఫీ సర్లమాదిరిగా వీరికి ప్రమోషన్లవిషయంలోనూ, యితర విషయాల్లోనూ సమానభావం చూపే వారుకారు. ఆఫీసర్లలో మొత్తం 19 జాతులకు చెందినవారుండేవారు. వీరిలో కొందరు విచక్షణ చట్టాలు అమల్లో ఉన్న దేశాలకుకూడా చెంది ఉండేవారు. (దక్షిణాఫ్రికా మొదలైనవి) ఆసియా దేశాలకు చెందని ఆఫీసర్లందరూ భారతనావికులంటే అసహ్యభావంతో చూచే వారు. ఈ పరిస్థితుల్లో, భారత నావికుల దేశాంతరవాసశిక్ష అనుభవిస్తున్నట్లు భావించే వారు. ఎప్పుడు తిరిగి తమ యిండ్లకు వెళ్ళి పోయే అవకాశం కలుగుతుందా అని ఆలో చిస్తూ కాలం గడిపేవారు.

ఆహారంవిషయంలో అసంతృప్తి

4. వీరికి యిచ్చేఆహారం ఏమీ సంతృప్తి కరంగా ఉండేదికాదు. రేషన్లు పాడుగా ఉండడంవల్ల, వంట మనుష్యులు చేతగాని వాళ్ళు కావడంవల్ల, ఆహారం ఏమీ బాగుం డేదికాదు. భారత నావికులకు ప్రత్యేకమైన వంటకాల యివ్వకుండా అలస్యంచేశారు.

5. జీతాల విషయంలోకూడ అసంతృప్తి వ్యాపించింది. సైనికులకిచ్చే జీతాలకంటే వీరిజీతాలు ఎక్కువే అయినా, వర్తక నౌక లలో యిచ్చే జీతాలతోనూ, ఇతర నావికుల కిచ్చే జీతాలతోనూ తమ జీతాలను పోల్చు కునేవారు. ఉదాహరణకు రాయల్ నేవీలోనూ, బర్మా నేవీలోనూ, సిలోన్ నేవీలోనూ యిచ్చే జీతాలకంటె వీరికి తక్కువ యిచ్చేవారు. బర్మా నావికు లకు, సిలోన్ నావికులకు యిచ్చే జీతాలైనా వీరికి యిచ్చి ఉండవలసిందని విచారణకమిటీ సభ్యులు అభిప్రాయపడుతున్నారు. అంతే గాక, ఆంగ్లేయులకు వివాహ జీవితం గడప డానికి ప్రత్యేక క్వార్టర్సు ఉండేవి; ప్రత్యేక ఎలవెన్సు ఉండేవి. భారతీయులకు ఇవేమీ లేవు. పింఛన్ స్కేళ్ళు కూడా చాల తక్కువ. రైల్వే ప్రయాణాలలో యూరపియన్లకు పెద్ద తరగతి టిక్కెట్లు. భారతీయులకు మామూలు మూడవతరగతి టిక్కెట్లు ఇచ్చేవారు.

6 మామూలు నావికులు కమీషన్డ్ ఆఫీ సర్లుగాను, వారంట్ ఆఫీసర్లుగాను ప్రమో షన్లుపొందే అవకాశం లేనే లేకపోవడంవల్ల తమకు అపచారం కలుగుతున్నట్లువారు భావించేవారు. రిజర్వు ఆఫీసర్లకు సహితం పెర్మనెంట్ కమీషన్లు ఉండకపోవడంవల్ల, వారిలో కలిగిన అసంతృప్తి సాధారణ నావికులకుకూడా వ్యాపించింది.

తిరుగుబాటుయొక్క రాజకీయ స్వరూపం

పై కారణాలవల్ల ఏర్పడిన అసంతృప్తి వల్లనే తిరుగుబాటుకు రాజకీయ స్వరూపం వచ్చింది. కొందరికి ఉద్యోగాలలో ప్రవేశించే టప్పటికే, రాజకీయ చైతన్యం ఉన్నా, ఎక్కువ మందిలో రాజకీయ పరిజ్ఞానం ఉద్యోగాలలో ప్రవేశించిన తర్వాతనే ఏర్పడింది. తమ యిబ్బందుల్ని గూర్చి ఎవరూ పట్టించుకో నందున విదేశీయుల పెత్తనం పోవాలనే భావం వీరిలో కలిగింది. వీటికితోడు అజాద్ హింద్ ఫౌజునుగూర్చి దేశమంతటా ప్రజలు స్తుతించడం చూచి, భారత నావికులలో సంచలనం బయల్దేరింది.

యుద్ధకాలంలో భారత నావికాదళం విపరీతమైన వేగంతో అభివృద్ధి కావడంవల్ల, తరిఫీదులేని అనేకమంది ఆఫీసర్లు ఉద్యో గాల్లోకి వచ్చారు. తరిఫీదు ఉన్నవారు అనేక పనుల్లో నిమగ్నమైపోయి, నావికులవిషయం ఆలోచించేవారు కారు.

కేంద్ర కార్యాలయంమీద ఎన్నో ఆరో పణలు మేము విన్నాం. వాటిపైన మేం ఎట్టి అభిప్రాయం ఇవ్వదంలేదు. ముఖ్యమైన ఆరోపణ ఏమంటే: ఉద్యోగాలీయడంలో ఇష్టుల్ని మంచి చూపు చూచేవారు; ఇతరుల విషయం పట్టించుకొనేవారు కారు. తరచుగా ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్ చేసేవారు. రాయల్ నేవీ యొక్క పద్ధతుల్ని గుడ్డిగా అనుకరించే వారు.

బొంబాయి ఫ్లాగ్ ఆఫీసరు, యితర అధి కారులు పరిస్థితుల తీవ్రతను ముందుగా అర్థం చేసుకోలేకపోయారు. భారత నావికుల కష్టాల విషయం ఆలోచించడంలోగాని, తమ అధికారాన్ని కఠినంగా అమలుజరపడంలో గాని, వీరు ఉచితరీతిని ప్రవర్తించలేదు.

తిరుగుబాటు జరిగినతర్వాత అధికారులు నావికుల పరిస్థితుల్ని బాగుచేయడానికి చేసిన కొన్ని పనులు వివరింపబడ్డాయి.

భారతప్రభుత్వ ప్రకటన

ఈ నివేదికపై భారత తాత్కాలిక ప్రభు

(మిగతా 4 వ పేజీలో)

'మా విదేశ నీతి సర్వ స్వతంత్రము'

పండిట్ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 20

మిత్రరాజ్య సమితి సర్వసభ్య సమావే శంలో అమెరికా తరఫున పాల్గొన్న ప్రతి నిధులలో ఒకడైన 'డల్లెస్' అమర్య ఒక ప్రకటనచేస్తూ 'సోవియటు భారతదేశంలో వున్న తాత్కాలిక హిందూ ప్రభుత్వంద్వారా మంచి పలుకుబడి సంపాదిస్తూంది' అని చెప్పాడు. ఆ మాటలను ఖండిస్తూ నేడు తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షులు పండిట్ నెహ్రూ ఈ విధంగా చెప్పారు:

"డల్లెస్ అల్లా చెప్పడానికి కారణం అజ్ఞా నం తప్ప వేరుకాదు. ప్రతి దేశంతోనూ స్నేహంగానూ, సహకారంతోనూ మెలగా లనే మా అభిప్రాయం. మేము ఏ ముఠాల తోనూ చేరము. మా విదేశ నీతి సర్వ స్వతంత్రంగా ఉంటుంది".

శ్రీమతి విజయలక్ష్మి ప్రకటన

మిత్రరాజ్యసమితికి వెళ్ళిన భారత ప్రతి నిధి వర్గ నాయకురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈవిధంగా ప్రకటిస్తున్నారు:

"ట్రస్టీ షిప్ కమిటీముందు అధికారంలో వున్నరాజ్యాలు పెట్టిన ట్రస్టీ షిప్ షరతులను ఎక్కువ న్యాయవంతముగా చేయ దానికై భారతదేశమూ, సోవియటూ కలిసి కృషిచేసాయి. ట్రస్టీ షిప్ షరతుల విషయమై మేమవలంబించిన దృక్పధానికీ రూజ్వెల్టు అభిప్రాయాలకి తేడాలేదు. మంచిచెడ్డల్ని గురించి మేము స్వతంత్రంగా ఆలోచించి, మా స్వతంత్ర పంథాను అనుసరిస్తాము. భారతదేశపు తాత్కాలికప్రభుత్వంలో హిందు వులు, ముస్లిములు కూడ వున్నారు. అది హిందూ ప్రభుత్వం కాదు"

రాజ్యాంగ సభలో పండిట్ నెహ్రూ తీర్మానం

బలపరుస్తూ నాయకుల ఉపన్యాసాలు

ఢిల్లీ, జనవరి 20

ఈవేళ రాజ్యాంగ నిర్మాణసభ తిరిగి సమావేశమైనప్పుడు నెహ్రూ తీర్మానంమీద (రాజ్యాంగసభ ఆశయాలనుగూర్చి) చర్చ ప్రారంభమయింది. తీర్మానాన్ని బలపరుస్తూ మొదట సర్. ఎస్. రాధాకృష్ణన్ యిలా ఉపన్యసించారు:

"బ్రిటిష్ ప్రణాళికద్వారా మనదేశానికి నిజమైన స్వాతంత్ర్యంగాని, ఐక్యతగాని చేకూరదని కొందరు వాదిస్తారు. ఇతర దేశా లలో హింసాయుతపద్ధతులద్వారా సాధించిన ఫలితాలను సంప్రతింపులవల్ల ఎలా సాధించ గల్గుతాము — అని కొందరడుగు తున్నారు. వారికి నేను చెప్పేదేమంటే, అవకాశం లభించినప్పుడు దాన్ని మన మేం దుకు ఉపయోగించుకోరాదు? బ్రిటిషు ప్రణా ళిక వల్ల మనకట్టి అవకాశం వచ్చింది. దాన్ని మనం ఉపయోగించుకుందాం.

"ఇండియా అధినివేశ స్వాతంత్ర్యంతో సంతృప్తిపడదు. సంపూర్ణ స్వాతంత్ర్యం మనకు కావాలి. అప్పుడు ఇంగ్లండుతో స్నేహ సంబంధాలు ఉంటాయా, ఉండవా - అనే విషయం బ్రిటిష్ ప్రభుత్వం అవలం బించే విధానంమీద ఆధారపడి ఉంటుంది. బ్రిటిషు ప్రభుత్వంతో ఇప్పుడు మనకుగల సంబంధం మాత్రం పోయి తీరాలి"

సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చాక కూడా సంస్థానాధీశు లుంటారట

తరువాత సంస్థానాలవిషయం మాట్లా డుతూ, రాధాకృష్ణన్ యిలాఅన్నారు: "ఇండియాలో రిపబ్లిక్ రాజ్యాంగం ఏర్పడ్డ తరవాతగూడా సంస్థానాధీశులు ఉండవచ్చు. అయితే వారు ప్రజలకు బాధ్యతవహించే పరి పాలనచేయాలి. సంస్థానాధీశులలో వారు చాలా మంది స్నేహితులున్నారు. వారు బ్రిటిష్ ప్రణాళికను అంగీకరిస్తున్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చేయడంలో వారు కూడా భాగస్వాములు కావాలని కోరు తున్నారు. ప్రపంచంలో సామ్రాజ్యాలే అంత రిస్తున్న సమయంలో మన సంస్థానాధీశులు కూడా ప్రజలకు బాధ్యతవహించి పరిపా లిస్తారని నేను ఆశిస్తున్నాను. సంస్థానాధీశు లంటే మనకు ద్వేషభావం ఉండకూడదు.

"మనం యీ సభలో కొన్ని వర్గాలకు మాత్రమే సంబంధించిన చట్టాలు తయారు చేయడానికి కూర్చోలేదు. భారతీయులందరికీ స్వరాజ్యం సమకూర్చిపెట్టడం మన ఆశ యం. ఎలాంటి నిరంకుశత్వం లేకుండా, సామాన్య ప్రజల కోర్కెలను తీర్చడం కోసం, మనమిక్కడ సమావేశమయాం. ఏ మతానికి చెందినా, ఏ జాతికి చెందినా ప్రజ లందరూ ఒకచేగమత వారి వాంఛలు సఫల మయేటట్లు మనం చూడాలి. అందువల్ల రాజ్యాంగసభయొక్క ఆశయాలను నిర్వ చించడంకోసం, సభ్యులందరూ వచ్చే వరకు (లీగ్ ప్రతినిధులు) వేచి యుండ నవసరంలేదు. కాంగ్రెసు, బ్రిటిషు ప్రకటనను అంగీకరించింది. గ్రూపింగుకు సంబంధించిన వ్యాఖ్యానాన్ని ఆమోదించింది. అలాంటిపరిస్థితుల్లో బ్రిటిష్‌ప్రభుత్వం ఏదో ఒక సాకుచూపి మన నిర్ణయాలు అమలు జరక్కుండా ఆటంకపరిస్తే, అది ద్రోహం అనిపించుకుంటుంది. మనం తయారుచేసే రాజ్యాంగచట్టంలో అల్పసంఖ్యాకులకు తగిన రక్షణలు ఉంటే, బ్రిటిష్‌ప్రభుత్వం దాన్ని అంగీకరించితీరాలి. అలా అంగీకరించకపోతే భవిష్యత్తు ఎలాఉంటుందో నేను ఊహించ డానికి సాధ్యంకాదు."

అవసరమైతే పోరాటంచేయగలం

ఎన్. వి. గాడ్గిల్ యిలా ఉపన్యసించారు:

"ఈ రాజ్యాంగసభ ఒక కార్యాచరణ కమిటీ. స్వాతంత్ర్యం కొరకు ప్రజలు అనేక పోరాటాలు జరపడంవల్లనే మనం ఈరోజు యిక్కడున్నాం. స్వతంత్ర భారతరాజ్యాం గాన్ని మనం తయారుచేసి. దాన్ని అమలు జరపమని కోరుతాం. బ్రిటిష్ పాలకులు శాంతంగా వెళ్ళిపోతే, బాధే ఉండదు. మనం పోరాడదలచుకోలేదని చెబుతాం. కాని పోరాటమే అవసరమైతే, మనం అందుకు తయారుగా ఉంటాం. అందు కవసరమైన సాధన సంపత్తి మనకుంది. అప్పుడు బ్రిటన్ యెడల భారతీయులకు ఎట్టి మైత్రీ భావం ఉండదు.

(మిగతా 4 వ పేజీలో)

పోలెండు ఎన్నికల్లో ప్రజాపక్షాల విజయం

సామ్రాజ్యవాదుల విషప్రచారానికి చెంపపెట్టు

వార్సా, జనవరి 20

పోలెండు ఎన్నికలు నిన్న జరిగాయి. రాత్రి ఏడుగంటలకు దేశమంతటా పోలింగు పూర్తి అయింది.

మొత్తం 444 స్థానాల్లో ప్రజాపక్ష సంఘ టన (ప్రభుత్వంలోవున్న కమ్యూనిస్టులు, సోషలిస్టుపార్టీ మొదలైన ప్రజాపక్షాల ఐక్య సంస్థ) కు ఇప్పటికి 327 స్థానాలూ, ప్రతి కూల పక్షమయిన మికోలాజిక్ పార్టీకి 26 స్థానాలు వచ్చాయని వార్సారేడియో ప్రకటించింది.

పూర్తిలెక్కలుత్వరలోనేతయారవుతాయి.

ఈ ఎన్నికల సందర్భంలో ప్రభుత్వ పక్షాలు ప్రతికూల పక్షంపై తీవ్ర నిర్బంధం ప్రయోగిస్తున్నవనీ, ఘోరమైన హత్యా కాండ సాగిస్తున్నవనీ బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాలూ, వాటి తొత్తులయిన మికోలా జిక్కు ఎంతో విషప్రచారం సాగించారు.

కాని, ఎన్నికలు స్వేచ్ఛగా జరిగాయనీ ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తున్నట్లు ఎక్కడా కనబడలేదనీ, విదేశ పత్రికా విలేఖరులకు సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వబడిందనీ, వారిపై సెన్సారింగులేదనీ సామ్రాజ్యవాదులవార్తాసంస్థయిన రాయిటరే అంగీకరించక తప్పిందికాదు. పై విషప్రచా రానికి ఇది చెంపపెట్టు.

మికోలాజిక్‌పార్టీకి చెందిన గూండాలు కొన్నిచోట్ల పోలింగు స్టేషన్లపై దాడిచేయ ప్రయత్నించారు. కాని, వారి ఆటలు సాగలే దని ప్రభుత్వం ప్రకటించింది.

ప్రజాస్వామికానికి విజయమని 'ప్రవ్దా'

పోలెండులోని 'ప్రవ్దా' విలేఖరి నిన్నటి ఎన్నికలను గురించి ఇలా రాశాడు: "ఎన్ని కల్లో పోలెండు ప్రజలు కనబరచిన క్రమ శిక్షణ ప్రజాస్వామికానికి గొప్ప విజయం. అభివృద్ధి నిరోధకులకు ఓటమి" ప్రతికూల పక్ష రౌడీల రైళ్ళను దోచుకోడానిక్కూడా తలపడ్డారన్నాడు.

Microfilmed from photocopy

ప్రజాశక్తి

1947 జనవరి 22 : బుధవారం

నంబూద్రిపాద్‌పై జామీను కేసు!

యువజన బాలసంఘాల సంక్రాంతి కార్యక్రమం

బెజవాడ, జనవరి 21

త్రికలూరు తాలూకా శీతనపల్లి యువజన సంఘం, అమలాపురం తాలూకా మాచవరం గ్రామ బాలసంఘం, గన్నవరం తాలూకా గండిగుంట గ్రామబాలసంఘం, కృష్ణాజిల్లా పుటుకూరు యువజనసంఘం, నరసాపురం తాలూకా జిన్నూరు యువజనసంఘం, ...

గుడివాడ పట్టణ యువజన సంఘం

కమ్యూనిస్టులపై దాడికి రాష్ట్రమంత్రటా నిరసన

విశాఖపట్నం, జనవరి 18

శుక్రవారం రాత్రి కోట వీధిలో బహిరంగ సభ జరిగింది. 1000 మంది ప్రజలు వచ్చారు. కామ్రేడ్ విజయకుమార్ దేశమంతటా కమ్యూనిస్టు ఆఫీసులపై జరుగుతున్న దాడులను ...

కాంగ్రెసు మాజీ యం. యల్. ఎ. వి. వి. నరసింహంగారు ఈ సోదాలు, అరెస్టులు సామ్రాజ్యవాదులకు, దోపిడీదార్లకు బలం చేకూరుస్తాయనీ శాంతి స్వాతంత్ర్య పోరాటానికి తీరని నష్టం కలుగజేస్తాయనీ అన్నారు.

ఓలేరు

ఓలేరు, జనవరి 17

రేపల్లెతాలూకా ఓలేరులో ప్రభుత్వవిర్ధ యాన్ని ఖండించటానికి సభ జరిగింది. యార్లగడ్డ కోటేశ్వరరావు, రామలింగేశ్వరరావుగార్లు ఈనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న దమన నీతిని ఖండించుతూ ప్రసంగించారు: వెంటనే యీ దాడులకు బాధ్యులయినవారిని శిక్షించాలని, దేశరక్షకు అందరినీ విడుదల చేయాలని తీర్మానం చేశారు.

మొగలకుదురు

మొగలకుదురు, జనవరి 17

నెల్లూరు

రాజమండ్రి

చినపాలెం

గండిగుంట

అనకాపల్లి

బాపట్ల

రేపల్లె

వీరవాసరం

ఎలవర్రు

గుంటూరుజిల్లా విద్యార్థి నాయకుని ఖండన

వెట్టి చేయ విరాకరిస్తే నోట్లో ఉమ్మి



'అతనికంటెపెమునుడు ఆచంటమల్లన్న'

భీమవరం తాలూకా కాంగ్రెసు నాయకుని ఖండన

చుట్టల కార్మికుని కొట్టారు 5 గంటలు గదిలో ఖైదు

పాలకొల్లు చుట్టలకంపెనీ యజమాని దౌర్జన్యం

పాలకొల్లు, జనవరి 14

పాలకొల్లులో చుట్టలకంపెనీ యజమాని కొటికలపూడి కృష్ణమూర్తి 14-1-47 తేదీని ఉ. 10½ గంటలకు వీరావి శ్రీరాములు అనే కార్మికుణ్ని తిట్టి కొట్టి గదిలోపెట్టి తాళం వేశారు. ...

విద్యామంత్రి వద్దకు డిటెన్షన్ల రాయబారం

బెజవాడ, జనవరి 20

బిర్లా కంపెనీలో కార్మికుల కష్టాలు

ఆంధ్ర పేపరుమిల్సు, పంచదార ఫ్యాక్టరీల్లో అడ్జూడికేషన్

పబ్లిక్ పరీక్షకుపంపే గడువు యింకావుంది

విద్యామంత్రి 15% మాత్రం చేయమన్నారట

గుడివాడ, జనవరి 20

ఆంధ్రరాష్ట్ర లాంచి పనివారల సమావేశం

నరసాపురంలో ఫిబ్రవరి 4 న

గుడివాడ విద్యార్థుల సమ్మె సాగుతోంది

గుడివాడ, జనవరి 20

17-1-47 వ తేదీ కూడ జయప్రదంగా సాగింది 17 వ తేదీ సాయంత్రం ఏక్షన్ కమిటీ సమావేశమై రామమోహనరావు విద్యార్థి కాంగ్రెసు, భోలే పోతురాజుగార్లను (వి. ఫెడరేషన్) మద్రాసు మంత్రులవద్దకు రాయబారం వెళ్ళవలసినదిగా తీర్మానించుకున్నారు. విద్యార్థి ఏక్షన్ కమిటీ అధ్యాన రామమోహనరావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. జనార్దనరావు, ఎమ్మారెడ్డి కృష్ణమూర్తిగార్లు డిటెన్షన్ విధానముయొక్క అనర్థాన్ని గురించి ఉపన్యసించారు.

ఫిరంగిపురం హైస్కూలు హెడ్మాష్టరు ఫాదరీ నిరంకుశచర్య

డిటెన్షను లేవు

ఆదర్శమైన కొల్లిపర హెడ్‌మాస్టరు

రైతుసంఘంలో సభ్యత్వం చేర్చండి

రాష్ట్ర రైతుసంఘ విజ్ఞప్తి

బెజవాడ, జనవరి 21

నల్లగొండజిల్లా దురంతాలపై ప్రజాప్రతినిధులే విచారణ జరపాలి

తెలంగాణా సహాయకసభలో నిర్ణయాలు

బెజవాడ, జనవరి 21

18-1-47 న బెజవాడలో జరిగిన తెలంగాణా సహాయ సంఘాల ప్రతినిధుల సభలో ఆమోదించబడ్డ తీర్మానాలు :

1. పౌరస్వత్వ హక్కులకొరకు పిల్పు పిప్పి చేయుచున్న ఎమ్ములు, వెట్టిచాకిరి, ...

కమ్యూనిస్టుపార్టీపై నిషేధం ఏజాతీయసంస్థా సహించదు

నైజాం ఆంధ్ర యువజన కాంగ్రెసు తీర్మానాలు

నల్లగొండ జిల్లాలో అత్యాచారాలపై ఖండన

స్టేటుకాంగ్రెసు కార్యకర్తలపై నిర్బంధవిధానం

స్వాతంత్ర్య పోరాటానికి బర్మా ప్రజల సంసిద్ధత

లండన్ చర్చలయెడ ప్రజల విముఖత

రంగూన్, జనవరి 20

బర్మాలో కార్మిక దినోత్సవంనాడు అరెస్టు చేయబడిన 12 మంది జైలులో అధికారుల ప్రవర్తనను నిరసిస్తూ నిరశనవ్రతం ప్రారంభించారు. నిర్బంధితు లందరినీ విడుదల చేయవలసిందనీ; కార్మిక దినోత్సవంనాటి పోలీసు చర్యలను అనధికార కమిటీచేత విచారణ చేయించాలనీ కోరుతూ కమ్యూనిస్టుపార్టీ రంగూన్‌లో బ్రహ్మాండమైన ప్రయత్నాలు చేస్తూంది. ఈ ప్రయత్నాలను అణచివేసేటందుకై సాయుధ పోలీసులను, సైనికులను వీధి మొగలలో, ఆఫీసులవద్ద, కీలకస్థానాలలో కాపలాపెట్టారు. అవసరమైతే కాల్చివేయవచ్చునని వారికి అధికారం ఇవ్వబడింది. పట్టణంలో 1000 మంది సైనికులున్నారని తెలుస్తూంది.

దానిపై కమ్యూనిస్టుపార్టీ నాయకుడు థాకిన్‌సో ఈ విధంగా చెప్పారు:

"కాల్చనీండి చూద్దాం! మా వెనకాల ఎందరు ప్రజలున్నారో వాళ్ళకే తెలుస్తుంది." థాకిన్‌సో కమ్యూనిస్టులేగాక, రెడ్ షర్టు కమ్యూనిస్టులు (థాన్‌టూన్ కమ్యూనిస్టులు) కూడా సంసిద్ధం అవుతున్నారు.

విందులవార్తలేగాని చర్చలమాట లేదు.

లండన్ చర్చలపై బర్మాపత్రికలు

రంగూన్, జనవరి 20

లండన్‌లో జరుగుతున్న చర్చలపై బర్మా పత్రికలు చాలా అసంతృప్తి తెలుపుతున్నాయి. "విందుల విషయమేగాని వ్యవహారాలచర్చ వినబడ్డంలేదు. జనవరి 31 నాటికి తిరిగి రావాలనే విషయం నాయకులు మరిచిపోయారా?" అని అన్ని పత్రికలూ అడుగుతున్నాయి.

ప్రత్యేకంగా లండన్ చర్చలలో పాల్గొంటున్న థాకిన్ బాసిన్, యూసాలమీద ప్రజాభిప్రాయం చాలా వ్యతిరేకం అవుతూంది.

బ్రిటిష్ ప్రభుత్వానికి జనరల్ ఆంగ్‌సాన్ ఇచ్చిన మెమోరాండం బర్మాప్రతినిధులందరి అంగీకారం పొందలేదని పైయిరువురు ప్రకటించారు. దానిపై బర్మాప్రజలు కోపావేశపరవశులయ్యారు.

షాన్‌సంస్థానాలలో బ్రహ్మాండమైన ప్రజాసమీకరణ జరపబడింది. సభలలో ఆంటీ ఫాసిస్టు లీగుయెడ తమ భక్తివిశ్వాసాలు ప్రకటిస్తూ తీర్మానాలు చేశారు.

నిన్నరాత్రి ఆంటీ ఫాసిస్టులీగ్ ఆఫీసుల ముందు పెద్దప్రదర్శనం జరిగింది. ఆంటీ ఫాసిస్టులీగ్ నాయకులు జనవరి 31 లోపున బర్మా తిరిగిరావాలనీ, స్వాతంత్ర్యానికై వెంటనే పోరాటం నడిపించాలనీ నినాదాలిచ్చారు.

వార్లీలకు చైతన్యం కమ్యూనిస్టులే కలిగించారు

(మా విలేఖరి)

బొంబాయి, జనవరి 18

షావుకార్లను వెనకవేసుకొని బొంబాయి కాంగ్రెసు మంత్రివర్గం ఆదివాసీలయిన వార్లీల విషయమై అవలంబిస్తూన్న నిర్బంధ విధానాన్ని మహారాష్ట్ర పత్రికలు చాలా తీవ్రంగా ఖండిస్తున్నాయి. కమ్యూనిస్టు వ్యతిరేకతకి పేరువడ్డ 'నవశక్తి' ఇల్లా వ్రాసింది:

"వార్లీల ప్రాణానికి షావుకార్లూ, జమీందార్లూ రెండు. తోడేళ్ళలాంటివాళ్ళు ఈ క్రూర జంతువులు నెత్తిమీద గాంధీ టోపీని పెట్టుకున్నంతమాత్రాన గంగిగోవులు కాలేరు... తమపై జరుగుతూన్న దౌర్జన్యాలనుఎదుర్కొ(నగల) పరిజ్ఞానాన్ని కమ్యూనిస్టులు వార్లీలలో కలిగించగలిగారు."

కమ్యూనిస్టులపై గూండా చట్టం వుపయోగించడాన్ని ఖండిస్తూ 'చిత్ర' ఇల్లా వ్రాసింది:

"అల్లర్లు లేపుతున్నారనే పేరున ఆయిదారుగురు కమ్యూనిస్టులను తరిమివేస్తున్న ప్రభుత్వోద్యోగులు ఆదివాసుల రక్తంపీల్చి జలగలలాగ తెగబలిసిన జమీందార్లలో ఒక్కడినీ ముట్టుకోలేకపోవడం ఆశ్చర్యం."

లోకమాన్య సంపాదకులయిన వి. వి. గాడ్గిల్ చెప్పినట్లుగా 'నవయుగ' యిలాగ వ్రాసింది:

"పాపం, ఆదివాసులయిన వార్లీలు ఎన్ని దారుణాలకో గురిఅవుతున్నారు. 'దయాదాక్షిణ్యాలు లేని' కమ్యూనిస్టు 'కిరాతకుల' కొద్దికాలంలో వాళ్ళలో అద్భుతమైన చైతన్యం కలిగించగలిగారు. చనూనముద్రులయిన గాంధీవాదులు చేయలేని పనిని సాధించారు.

"వార్లీలు పల్లెలనాగరికులు తనభార్యను పరాయివాడు బలవంతంగా తన కళ్ళముందు చెరుస్తున్నా చెయ్యి ఎత్తలేనంత భయస్థులైన వార్లీలు నేడు తమపైజరుగుతూన్న దౌర్జన్యాలను ఎదిరించ గలుగుతున్నారు. మంచి కట్టుదిట్టమైన సంఘం పెట్టుకున్నారు."

వార్లీ తిరుగుబాటుకు కమ్యూనిస్టులే మూలం

మొరార్జీ దేశాయి ప్రకటన

బొంబాయి, జనవరి 20

తమరు సాగించిన క్రూరహింసాకాండను సమర్థించుకొంటూ బొంబాయి పోలీసు శాఖా మంత్రి మొరార్జీదేశాయి పత్రికా విలేఖరుల సభలో ఈ విధంగా చెప్పారు:

"కమ్యూనిస్టులు కిసాన్‌సభల పేరున వార్లీలను రెచ్చగొట్టారు. వారంతాముఠాలుగా ఏర్పడి కల్లోలాలు ప్రారంభించడంచేత అత్యవసర చర్యలు తీసుకోవలసివచ్చింది. ఇంచుమించు 25 గ్రామాలలో కల్లోలాలు కలిగించిన తుంటరులను త్వరలోనే పట్టుకుంటాం. సైన్యాలు పంపాక పరిస్థితులు శాంతిచవన్నాయి."

రైతు నాయకుని ఆస్తి జప్తు

బొంబాయి రైతుల ప్రతిఘటన

కార్వార్, జనవరి 18

కొంతమంది భూస్వాములు కార్వార్ తాలూకా కిసాన్‌సభ అధ్యక్షుని ఆస్తిని జప్తు చేయించడానికై 50 మంది సాయుధ పోలీసులతో కార్వార్‌కు 12మైళ్ళలోవున్న 'ఉక్షే' గ్రామంవెళ్ళారు. గ్రామంలోవున్న రైతులు 300 మందికిపైగా (100 గురు స్త్రీలుకూడా వున్నారు) రైతుసంఘ అధ్యక్షుని యింటి ముందుగుమికూడి జప్తుచేయకుండా సత్యాగ్రహం ప్రారంభించారు.

వీరిలో నలుగురిని పోలీసులు అరెస్టుచేసి కార్వార్ తీసుకువెళ్ళారు.

ఒరిస్సా కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ. అరెస్టు

కటక్, జనవరి 20

బర్‌గాంగ్ అనేచోట గ్లాసుఫ్యాక్టరీముందు పికెటింగ్ చేసినందుకై ఒరిస్సా శాసనసభ సభ్యుడు కామ్రేడ్ వైద్యనాథరథ్, మరి ఆరుగురు అరెస్టు చేయబడ్డారు.

ఈ ఫ్యాక్టరీలో పనివారు జీతాలు పెడుగుదల కావాలనీ, తొలగించిన కార్మికులను చేర్చుకోవాలనీ కోరుతూ 50 రోజులనుండి సమ్మె చేస్తూన్నారు. ఈసమ్మెసందర్భంలో ఇంతవరకు 38 గురు అరెస్టు చేయబడ్డారు.

ఇటలీ ప్రభుత్వం రాజీనామా

రోమ్, జనవరి 20

ఇటలీ ఉపప్రధానీ, విదేశాంగ మంత్రి అయిన నెన్నీ (కమ్యూనిస్టుపార్టీతో ఐక్యత కావాలంటున్న సోషలిస్టు నాయకుడు) నిన్న రాజీనామా యిచ్చాడు. దానిమీద ప్రధాని డిగాస్పెరి ఈ వేళ తన మంత్రివర్గం అంతటికీ రాజీనామాను ఇటలీ అధ్యక్షుడయిన నికోలోకు అందజేశాడు. వివిధపార్టీల నాయకులనందరినీ సమావేశపరచి, కొత్త మంత్రివర్గనిర్మాణాన్ని గురించి ఆలోచించవలసిందని సూచించాడు.

సరిహద్దు విషయమై పొరుగు దేశాలతో ప్రత్యేక ఒడంబడికలకు ఆవకాశం కావాలని నెన్నీ

ఇటలీతో శాంతి ఒడంబడిక ఇటలీ ప్రజల కోరికల్లో ఒక్కదానినికూడా నెరవేర్చడం లేదనినెన్నీ బ్రిటిష్, రష్యా, అమెరికా, ఫ్రెంచి రాయబారులకు ఒక నోటు యిచ్చాడు. ముఖ్యంగా సరిహద్దు విషయంలో చాల అన్యాయం జరిగిందన్నాడు. ఆ కారణంచేత, సరిహద్దు విషయంలో పొరుగు దేశాలతో ప్రత్యేక ఒడంబడికలను కుదుర్చుకొనే హక్కు ఇటలీకి కావాలని ఈనోటు కోరింది.

[ట్రీస్టీ పట్టణాన్ని అటు యుగోస్లావియాకూ, ఇటు ఇటలీకీ దక్కకుండా తమ గుప్పిట్లో పెట్టుకోవాలని బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదులు చూస్తున్నారు. దీనిని గురించి మార్షల్ టిటో ఇటలీ ఉపప్రధానీ, కమ్యూనిస్టునాయకుడూఅయినటోగ్లియాటితో లోగడ సంప్రతింపులు జరిపాడు. గొరీజియా నగరాన్ని యుగోస్లావియాకు ఇవ్వడానికి ఇటలీ అంగీకరిస్తే, ట్రీస్టీని పూర్తిగా ఇటలీకి విడిచిపెట్టడానికి యుగోస్లావియా అంగీకరిస్తుందనీ, అవిధంగా పరాయి సామ్రాజ్యవాదులకు అవకాశం ఇవ్వకుండా, ఈ సమస్యను పరస్పర సద్భావంతో పరిష్కరించుకోవచ్చుననీ టిటో సూచించాడు. నెన్నీ ఇలాంటి ఒడంబడికకు తన సమ్మతిని తెలియజేశాడు]

శాంతి ఒడంబడికలపై బైరన్సు సంతకం

వాషింగ్టన్, జనవరి 20

జేమ్సు బైరన్సు అమెరికా విదేశాంగ కార్యదర్శి పదవినుండి వెళ్ళిపోయే ముందు ఇటలీ, రుమేనియా, బల్గేరియా, హంగరీ, ఫిన్లండు దేశాలతో శాంతి ఒడంబడికలపై సంతకాలు చేయాలని అనుకున్నారు

వాటిపై అతను సంతకాలు పెట్టడం ఈ వేళ జరిగింది.

నావికుల తిరుగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

త్వం ఒక ప్రకటన చేసింది. అందులో క్రింది విషయాలను తెలియజేసింది:

ఈ తిరుగుబాటువల్ల గుణపాఠాలేమంటే:

1. అధికారులు తమక్రింద పనిచేసేవారి యోగక్షేమాలను గురించి బాగా ఆలోచించాలి. కష్టాలేమైనా చెప్పుకుంటే, వాటికి సంజాయిషీ యివ్వడం కాకుండా, వాటిని తీర్చడానికి ప్రయత్నించాలి.

2. ఆఫీసర్లకు సరియైన తరిఫీదు ఇవ్వకుండా, నావికాదళాన్ని అంత వేగంగా వృద్ధి చేయడం పొరబాటు. యుద్ధకాలంలో అవసరమయే తరిఫీదును శాంతికాలంలోనే ఇవ్వాలి.

ప్రభుత్వ ప్రకటనలో ఇంకా యిలావుంది: "ఈ గుణపాఠాలను గుర్తుంచుకొని భారత జాతీయవాంఛల కనుగుణ్యంగా, భారతజాతికి బాధ్యతవహించేవిధంగా, నావికాదళాన్ని తయారుచేయవలసియుంది. ఇందుకు ఆఫీసర్లంతా భారతీయులుగానే ఉండాలి. ఈ నివేదికలో చూపబడిన లోపాలన్నింటినీ సరిచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. దేశ రాజకీయాలలో నావికులు శ్రద్ధ తీసుకోవలసిందే. కాని, కష్టాల నీడేర్చుకొనేటందుకు రాజకీయాలనొక సాధనంగా ఉపయోగించుకోవడం ప్రమాదకరం. ఎవరి అభిప్రాయాలు వారుకలిగియుండవచ్చు.కాని, పార్టీరాజకీయాలలో పాల్గొనడానికి ఎంత మాత్రము వీల్లేదు. జాతి పక్షత చూపబడుతూందనే అనుమానం లేకుండా చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటుంది. తిరుగుబాటుకు మూలకారణం, నావికులు చిరకాలం నుంచీ అనుభవిస్తూన్న కష్టాలే. ఈ విషయంతో ప్రభుత్వం ఏకీభవిస్తోంది."

ఫ్రెంచి నావలపై బహిష్కారణను అమలుజరపండి

భారత కార్మికనాయకుల ప్రకటన

బొంబాయి, జనవరి 20

ఇండియా, సిలోన్లనుండి ఫ్రాన్సుకు, ఫ్రాన్సునుండి ఈ రెండు దేశాలకు పోయే నావలను బహిష్కరించవలసిందని అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమృణాలకాంతిబోసు, ఇండియా సిలోన్ కార్మికులకు మొన్న పిలుపిచ్చారు. ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులూ, ప్రపంచ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులూ అయిన యస్. ఏ. డాంగే, ట్రేడ్ యూనియన్‌కాంగ్రెసు ఉపాధ్యక్షులయిన యన్. యమ్. మిరాజ్‌కర్, కార్యవర్గ సభ్యులయిన బి. టి. రణదివేలు ఈ చర్యను పూర్తిగా బలపరుస్తున్నామంటూ ఒకప్రకటన చేశారు.

'ఐల్ డిఫ్రాన్సు' అనే ఫ్రెంచినావ 8 వేలమంది సైనికులతో టులాన్‌నుండీ, 'ఫోన్ 2' అనే మరొకనావ 1700 సైనికులతోనూ, మూడువేల టన్నుల యుద్ధసామగ్రితోను మార్సేల్సునుండిఇండోచైనాకు బయలుదేరాయని తెలుస్తూంది. ఈ నావలు ఇండియా, సిలోన్, సింగపూరుల్లో ఏ ఓడరేవుకు వచ్చినా రేవుల కార్మికులు పూర్తిగా బహిష్కరించాలని పై ప్రకటన కోరింది.

వియట్-నామ్‌పై సైన్యాక్రమణను ఫ్రెంచి ప్రభుత్వం వెంటనే మానుకొనేలా ఫ్రెంచి కార్మికులు ఒత్తిడిచేయాలని కోరుతూ ఇండియాలోని ట్రేడ్‌యూనియన్లన్నీ తీర్మానాలు చేసి ఈ దిగువ అడ్రసుకు విమానటపాద్వారా పంపాలని ఈ ప్రకటన కోరింది

Benoit Franchon, Genaral Secretary C.G.T., Paris: France.

ఫ్రెంచి నావల బహిష్కారోద్యమాన్ని బలపరచవలసిందిగా ప్రపంచ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ని కోరుతూ తీర్మానాలు విమానటపాద్వారా ఈ దిగువ అడ్రసుకు పంపాలని కోరారు—

Louis Saillant, Genaral Secretary- W. F. T. U. Paris: France.

రాజ్యాంగసభ

(మొదటి పేజీ తరువాయి)

సామ్రాజ్యవాదం సులభంగా అంతంకాదని విజయలక్ష్మి

తరవాత, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ యిలా అన్నారు: "సామ్రాజ్యవాదం అంత సులభంగా అంతంకాదు బర్మా, ఇండోచైనా, ఇండోనీషియా దేశాల్లో ఏమిజరుగుతూందో మన చూస్తున్నాం. చరమావస్థలో ఉన్నప్పటికీ, సామ్రాజ్యవాదం తన అధికారంకోసం పెనుగులాడుతుంది.

"శాన్‌ఫ్రాన్సిస్కోలో మిత్రరాజ్యసమితి స్థాపించబడేటప్పుడు ఏమిజరిగిందో మీ కందరికీ తెలుసు. ఆసియాదేశాల ప్రతినిధులంటూ కొందరిని తెచ్చి, వారిద్వారా సామ్రాజ్యవాదులు పెత్తనం సంపాదించారు. ఇప్పుడు కూడా యూరపియన్ దేశాల కీయబడిన ప్రాతినిధ్యంతో పోల్చిచూస్తే, ఆసియా దేశాలకు చాల తక్కువ ప్రాతినిధ్యం మిత్రరాజ్య సమితిలో లభించింది. ఈ అన్యాయాన్ని గురించి క్రిందటి సమావేశంలో ఇండియా ప్రతినిధులు ఎలుగెత్తి ఖండించారు. ప్రపంచములోని పీడితజాతు లందరి తరఫున నిలబడి పోరాడారు. ఈ విషయాన్ని గుర్తించక తప్పించకాదు. ఇందుకు కారణం ఏమంటే ప్రపంచాని కింతకూ నాయకత్వం వహించగల శక్తి భారతదేశానికుంది. అందువల్ల మనం యీ సభలో భావిభారత రాజ్యాంగాన్ని తయారు చేస్తున్నామంటే ఒక్క మన దేశం విషయమే దృష్టిలో ఉంచుకోకూడదు. ప్రపంచమంతా మనినుంచి ఉత్తేజం పొందేలా వ్యవహరించాలి. మొదట మనం ఆసియా దేశా లన్నింటికీ మార్గంచూపాలి. ఆసియా వాసులు ప్రపంచానికి మార్గదర్శకు లవాలి. అందుకు మనం రాజకీయంగానే కాకుండా, ఆర్థికంగాను, వైజ్ఞానికంగానుకూడా స్వాతంత్ర్యం సంపాదించుకోవాలి."

రాజ్యాంగసభ తయారుచేయబోయే చట్టం ప్రజాసామాన్యానికి పూర్తి రక్షణయిచ్చేటట్లు ఉండాలనీ. అందుకవసరమైన పరిస్థితులను కూడా కల్పించాలనీ, ప్రొఫెసర్ రంగా చెప్పారు.

ఎస్. నాగప్పగారు (హరిజన) యిలా అన్నారు. "మనదేశంలో హరిజనులు, ఆదివాసులు భూదేవికి నిజమైనబిడ్డలు, ఇతరులంతా దేశాన్ని విడిచిపెట్టివెళ్ళినా, వారు మాత్రం ఇక్కడే ఉంటారు. ముస్లింలీగ్ ఈసమావేశంలో పాల్గొనకపోవడం విచారించదగ్గ విషయం. నిజంగా వారు దేశ స్వాతంత్ర్యాన్ని కోరితే, రాజ్యాంగసభలో పాల్గొంటారు.

"మనమంతా యీరోజున బ్రిటిష్ వాళ్ళను పైదొంగలని చెబుతున్నాం. నేను మరో అడుగు ముందుకువేస్తాను. వర్ణాశ్రమధర్మం తీసుకొచ్చి అనేకమందిని కృంగదీసిన ఆర్యన్ వలసజాతుల్ని, మహమ్మదీయుల్ని, కూడా పైదొంగలని నేనంటాను అయితే, వారు వెళ్ళిపోయేటందుకు మరోదేశంలేదు. అందరూ ఈదేశంలోనే నివసించవలసివుంది. కాబట్టి, సోదరభావంతో మనంమెలుగుతూ, స్వాతంత్ర్యసిద్ధికి కలసికృషిచేయవలసిఉంది.

"ఈ తీర్మానానికి హరిజనులు చాలా కృతజ్ఞులై వుంటారు. అయితే, ఇందులో ఉన్న సిద్ధాంతాలు కార్యరూపం దాల్చాలి. మేమొక ప్రత్యేక జాతికి చెందినవారమనినేననను కాని, రాజకీయంగా మేం అల్పసంఖ్యాకులం. భారతీయులలో ఆయిదవవంతు హరిజను లున్నారు. అందువల్ల దేశ పరిపాలనా విధానంలో మాకుకూడా ఉచితస్థానముండాలి. స్వలాభంకోసం ఒక వర్గాన్నిగాని, ఒక మతాన్నిగాని ఉపయోగించుకోరాదు. డిసెంబరు 6 ప్రకటనను కాంగ్రెసు అంగీకరించడంవల్ల చాలాదూరం మనం పోయాం."

జగత్‌నారాయణలాల్ యిలా ఉపన్యసించారు: "భారతీయులకు అధికారం శాంతియుతంగా సంక్రమించుతుందో, విప్లవం ద్వారా సంక్రమించునో బ్రిటిష్‌ప్రభుత్వం మీద ఆధారపడివుంది. ఐర్లండులో మాదిరిగానే మన దేశంలోకూడా బ్రిటన్ విప్లవానికి దారితీసే చర్యలకు పూనుకొంటూంది. అందువల్ల, రిపబ్లిక్ రాజ్యాంగాన్ని తయారు చేయడంలో ప్రజలమీదే మనం ఆధారపడాలి."

అల్‌గురాయశాస్త్రిగారు, తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada. Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE